

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,15 డిశంబర్ 2025

8 పేజీలు


## అన్నయ్యపేటలో అట్టహాసంగా

# 'కాపు కళ్యాణ మండపం' ఆవిష్కరణ

- శంఖం పూరించిన కార్మిక శాఖ మంత్రి సుభాష్ !

- సామాజిక భవనంలో భోజనశాలకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి సంచలన హామీ





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రామచంద్రపురం రూరల్ అన్నయ్యపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కాపు కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఆదివారం ఉల్లాసభరిత వాతావరణంలో, ప్రజాప్రతినిధుల సమక్షంలో అద్భుతంగా జరిగింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి,శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మండపాన్ని జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవం ఆ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించింది.

**నిధుల హామీతో హర్షం :** కళ్యాణ మండప ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ,ఈసామాజిక భవనంకాపు సోదర సోదరీమణుల చిరకాల వాంఛ అని,దీని నిర్మాణంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెళ్లిళ్ళు, శుభకార్యాలు జరుపుకునేందుకు గొప్ప వేదిక లభించిందని ప్రశంసించారు.అయితే,మండపంలో భోజనశాల లేని లోటును ప్రస్తావించిన ఆయన,"ఆ భవన నిర్మాణం నా బాధ్యత! దానికి అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేస్తానని" సభాముఖంగా గంభీరంగా ప్రకటించారు. మంత్రి సుభాష్ ఇచ్చిన ఈ సంచలన హామీతో సభ ప్రాంగణం చప్పట్లతో, జైజై ధ్వానాలతో

- తరువాయి 2లో..

రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహెూత్సవ్ 2025 డిసెంబర్ 16 నుంచి 21 వరకు

# పోటీలు నిర్వహణ

21న మారథాన్ నిర్వహణ

22న ముగింపు వేడుకలు - ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడామహెూత్సవ్ 2025 ను జిల్లాలోని 18 మండలాల, జిల్లా కేంద్రంలో డిసెంబర్ 16 నుండి 21వరకు ఘనంగా క్రీడా వేడుకలు, డిసెంబర్22న ముగింపు వేడుకలు నిర్వహించనున్నట్లు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.యువతలోక్రీడలపై ఆసక్తిపెంపు, ఆరోగ్యం-ఫిట్‌నెస్ ప్రోత్సాహం, గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతిభా వంతులైన యువక్రీడాకారులను గుర్తించడం ఈమహెూత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు.మొత్తం 18 మండలాల్లో విభిన్న క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 21న జిల్లాకేంద్రం రాజమహేంద్రవరంలో మహిళల, పురుషుల మారథాన్‌రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పురుషులకు 5కి.మీ.మారథాన్,మహిళలకు 3కి.మీ. మారథాన్ ఆర్ట్సకళాశాలనుంచిప్రారంభమవుతాయనీ తెలియచేశారు. డిసెంబర్ 22న ఆర్ట్స్ కళాశాలలో అవార్డు ప్రదానోత్సవం ఏర్పాటు చేయబడిందనీ తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

- తరువాయి 2లో..

## మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై

# కఠినమైన చర్యలు తీసుకోవాలి

**- శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** మహిళలపై, మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం వీలైనంత తొందరగా కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రత్యేక పాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరగా శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్‌చేశారు.మనరాష్ట్రంలో యువత, పురుషులు కల్తీ మద్యానికి, గంజాయికి, మత్తుపదార్థాలుకు బానిసలై నైతిక విలువలు మరచి మానవత్వాన్ని మరిచి మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీనికోసం ప్రత్యేకంగా అన్ని విద్యా కేంద్రాల యందు విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్, నైతిక విలువలు సామాజిక విలువలు, కుటుంబ విలువలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ ఇవ్వాలని,

- తరువాయి 2లో..

## మల్లాడి సత్యలింగం నాయకర్‌గా

# కాకినాడ జిల్లా సాధిస్తాం

ఉప్పలంకలో వేలాదితో హెూరెత్తిన బహిరంగ సభ

మహా విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్

చిరస్మరణీయ కృషిని సన్మానించే అద్భుత ఘట్టం!







**ఉమ్మడీగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** బ్రిటిష్ పాలకుల కాలంలోనే వేదపాఠశాల స్థాపనతో సనాతన ధర్మానికి పునాదివేసి, ఒకటో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యనందించే ఎంఎస్ ఎన్ చారిటీస్ విద్యా సంస్థలను నెలకొల్పి, వందల ఎకరాల భూమిని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ధారపోసిన మహా విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉప్పలంక గ్రామంలో వేలాదిమందితో ఓ భారీ బహిరంగ సభ హెూరెత్తింది.

**ఉద్యమానికి ఉప్పెనలా మద్దతు :** మల్లాడి సత్యలింగం నాయకర్ కాకినాడ జిల్లా నామకరణ సాధన సమితి అధ్యక్షుడు పంపన రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ చారిత్రాత్మక సభకు మల్లాడి అభిమానులు, ఎంఎస్ఎన్ చారిటీస్ పూర్వ విద్యార్థులు, మత్స్యకార సామాజిక వర్గమేధావులు,ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.

- తరువాయి 2లో..

# జాతీయ కవిత విజేతగా సుబ్బారావు

**-అభినందించిన ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** జాతీయ కవిత టాప్ 20 విజేతగా సుబ్బారావు సత్తాచాటారు.ఈ సందర్భంగా కొత్తపేట కు చెందిన డాక్టర్ వి.వి.వి.ఎస్ సుబ్బారావును కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అభినందించారు.36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక ఇటీవల ఆన్లైన్ జాతీయ కవితా పోటీలు నిర్వహించారు"దగ్గరవుతున్న దూరాలు"(బంధాలు, బంధుత్వాలు) అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీల్లో సుబ్బారావు తన ప్రతిభను కనబరిచి టాప్ 20 విజేతగా నిలిచారు ఆ మేరకు శ్రీశ్రీ కళావేదిక అధినేత కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సంస్థ జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం,

- తరువాయి 2లో..

# రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ కీలక ప్రకటన

**కాకినాడ జిల్లాలో విలీన ప్రకటనపై జేఏసీ ధన్యవాదాలు**
**మండల పరిషత్ సమావేశంలో వాకౌట్ చేసిన ప్రజాప్రతినిధులు**
**మిగిలిన నాయకులకు మద్దతు ప్రకటించాలని జేఏసీ విజ్ఞప్తి**

**రామచంద్రపురం, మేజర్న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలనే ప్రజల డిమాండ్‌కు మద్దతుగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ స్పష్టమైన వైఖరి ప్రకటించడంపై రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జేఏసీ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

కాకినాడ జిల్లా ఏర్పాటు విషయంలో శనివారం జరిగిన రామచంద్ర పురం మండల పరిషత్ (ఎంపీపీ) సమావేశంలో ప్రజాప్రతినిధులు ఐక్యంగా వాకౌట్ చేయడంపై ఆదివారం ఓ ప్రకటన లో జేఏసీ ప్రశంసించింది. ఈ వాకౌట్‌కు తోడు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని స్పష్టంగా మద్దతు ప్రకటించడాన్ని జేఏసీ స్వాగతించింది.

**నాయకులకు జేఏసీ కృతజ్ఞతలు**

"రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలన్న ప్రజల న్యాయబద్ధమైన, దీర్ఘకాలిక డిమాండ్‌కు మద్దతుగా మండల పరిషత్ సభ్యులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు ఐక్యంగా వాకౌట్ చేయడం అభినందనీయం" అని అఖిల పక్ష జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు మరియు కోకన్వీనర్ బత్తుల సిద్ధూ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశంపై ధైర్యంగా మద్దతు ప్రకటించిన శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరికొందరు నాయకులకు జేఏసీ విజ్ఞప్తి అదే సమయంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ కూడా తండ్రి బాటలో ముందుకు వచ్చి కాకినాడ జిల్లా సాధనకు తన మద్దతును ప్రకటించాలని జేఏసీ కోరింది. అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కూడా తక్షణమే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన మద్దతును వెల్లడించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఉద్యమానికి మరింత బలంగా ప్రజాప్రతినిధులు చూపుతున్న ఈ ధైర్యవంతమైన వైఖరి కాకినాడ జిల్లా సాధన ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. "ఈ ఉద్యమంలో ప్రజాప్రతినిధుల ఐక్యత ప్రజల విజయం దిశగా కీలక పాత్ర పోషిస్తుంది" అని వారు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి కాకినాడ జిల్లా సాధన కోసం సాగుతున్న ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలని అఖిల పక్ష జేఏసీ ఈ సందర్భంగా పిలుపునిచ్చింది.

# బడుగుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు 'వంగవీటి

**– రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని**



**పెదవేగి,మేజర్న్యూస్ :** పెదవేగి మండలం ములక్కాయపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆదివారం ఉదయం స్థానిక కూటమి నాయకులు, గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి భారీ గజమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆఖరి వరకు పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వంగవీటి మోహన్ రంగాపేరు రాష్ట్రచరిత్రలోచిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు, వారి ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. తలుతా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన చింతమనేని స్థానిక ప్రజలు మహిళలు పూలమాలలు వేసి మన స్వాగతం పలికారు. అనంతరం పినకడిమి గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన పామర్తి.ఝాన్సీ రాణి అనే మహిళకు ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1లక్షా యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితురాలి ఇంటివద్దకు వెళ్లిస్వయంగాచెక్కును అందజేశారు. బాధితురాలీ యోగక్షేమాలు, కుటుంబ సభ్యుల క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు.

తమన ఆదుకున్న ఎమ్మెల్యే చింతమనేనికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్నకాలనీరోడ్లను పరిశీలించి, శుభ్రత పాటించకపోవటం పై అసంతృప్తి వ్యక్తం చేసి గ్రామాల్లో డ్రైన్లు రోడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని లేని యెడల గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడతారని తగిలించడం తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ, ఎంపీటీసీ కొట్టు నరేష్, పెన్మెత్స జయప్రకాష్ నారాయణ, సుగసాని గంగయ్య సహా పలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్లాడి సత్యలింగం నాయకర్‌గా కాకినాడ జిల్లా సాధిస్తాం

మొదటిపేజి తరువాయి

**తమిళనాడు నుంచి మద్దతు:** ముఖ్య అతిథిగా పాల్గొన్న తమిళనాడు పీఎంకే పార్టీ వైస్ ప్రెసిడెంట్ అన్బుమణి రామ్ దాస్ తనయుడు గుణనిధి ధనరాజ్ ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. కాకినాడ జిల్లాకు మల్లాడిసత్యలింగం నాయకర్ పేరు పెట్టాలని కోరుతూ తన తండ్రిద్వారాఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ప్రత్యేక లేఖ పంపినట్లు ఆయన వెల్లడించారు.

**వక్తల గళంలో సవాల్..**"శాంతియుతంగా సాగుతున్న ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోతే, మత్స్యకార సామాజిక వర్గ అఖండ బలం, ఎంఎస్ఎన్ చారిటీస్ పూర్వ విద్యార్థుల సమైక్య గళంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతతరం చేసి,తమ లక్ష్యాన్ని సాధించి తీరుతామని" వక్తలు స్పష్టమైన హెచ్చరిక చేశారు. ఇది కేవలం నామకరణ ఉద్యమం కాదని, మహా విద్యాదాతకు ఇచ్చే సముచిత గౌరవం అని వారు ఉద్ఘాటించారు.

సన్మానం: ఈ కార్యక్రమంలో భాగంగా,ముందుగా ప్రదర్శించిన నాయకర్ డ్రామాకు అద్భుతమైన సంగీతం అందించిన మ్యూజిక్ డైరెక్టర్ కె.వి. రమణను ముఖ్య అతిథి గుణనిధి ధనరాజ్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో చెక్కాఅజయ్‌వర్మ, నల్లంశ్రీనివాస్, పొన్నమండ రామ లక్ష్మి, ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి నాయామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

విద్యాసంస్థలు, గవర్నమెంట్,ప్రైవేట్ ఆఫీసుల నందు టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించాలన్నారు. గత నెల రోజుల క్రితం ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామంలో ఒక మైనర్ బాలికపై ఒక ప్రబుద్ధుడు కీచక పర్వం మరువకముందే గత 15 రోజుల క్రితం ముమ్మిడివరం మండలం తానేలంక గ్రామంలో బాలికల వసతి గృహము నుండి ఒక స్త్రీ సహాయముతో అమ్మాయిని కిడ్నాప్ చేసి ఆగాయిత్యానికి పాల్పడిన విషయం తెలిసిందే, ఇప్పుడు ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామం నందు కామంతో కళ్ళు మూసుకుపోయి కన్న కూతురిపైనే కన్నేసి పలుమార్లు భయపెట్టి అఘాయిత్యానికి పాల్పడిన వాడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులు అన్నింటిలో కూడా జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి వీలైనంత తొందరగా విచారణ జరిపి శిక్ష పడేలాగా తదుపరి చర్యలు తీసుకోవాలని, స్త్రీలపై మరియు మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వీళ్ళపై పోలీసు వారు రౌడీషీట్లు ఓపెన్ చేసి వీరి కదలికలపై నిఘా ఉంచకపోతే సమాజానికి చాలా ప్రమాదముగా మారుతుందని ఇజ్రాయల్ అన్నారు.

# అన్నయ్యపేటలో అట్టహాసంగా 'కాపు కళ్యాణ మండపం' ఆవిష్కరణ

మొదటిపేజి తరువాయి

మార్మోగింది.

**మాజీ ప్రజాప్రతినిధులకృషికి గుర్తింపు :**కాపు నాయకులు ఈ సందర్భం గా మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మక మండపం నిర్మాణానికి రాజ్యసభ సభ్యులుగా ఉన్నప్పుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తన నిధుల నుంచి ఉదారంగా రూ. 30 లక్షలు, అలాగే అప్పటి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు రూ. 25 లక్షలు మంజూరు చేశారని కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. భోజనశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి సుభాష్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వంగవీటి రంగాకు నివాళి :** కార్యక్రమం ప్రారంభంలో,దివంగత కాపు ఆరాధ్య నాయకులు వంగవీటి మోహన రంగా విగ్రహానికి మంత్రి సుభాష్‌తో పాటు ఇతర ప్రముఖులు పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈమండపం ఆయన ఆశయాలకు ప్రతిరూపంగా నిలవాలని ఆకాంక్షించారు.

**ప్రముఖుల ప్రవాహం:** ఈ వైభవోపేత కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్,పిల్లి సూర్య ప్రకాష్, ఎంపీపీ అంబటి భవాని,గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి నాగేశ్వరరావు (దొరబాబు), సలాది శ్రీనివాసరావు, శేఖా బాబ్జి సహా అనేకమంది ముఖ్య నాయకులు, కాపు సంఘాల ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహోత్సవ్ 2025 డిసెంబర్ 16 నుంచి 21 వరకు

# పోటీలు నిర్వహణ

మొదటిపేజి తరువాయి

రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్: https://sansadkhelmahotsav.inఈ మహోత్సవంలో భాగంగా అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో–ఖో, టెన్నికాయిట్ (మహిళలు), త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి 10 క్రీడా విభాగాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. కనీసం ఐదు క్రీడల్లో ప్రతి మండలంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ, వాటిలో యోగా విభాగం తప్పనిసరి ఎంపిక చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. డిసెంబర్ 16, 17, 18 తేదీల్లో మండల స్థాయిలో, 19, 20, 21 తేదీల్లో జిల్లా స్థాయిలో క్రీడా విభాగాల పోటీలు జరుగుతాయన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు 21వ తేదీన మారథాన్, 22న ముగింపు వేడుకలు అదే ప్రాంగణంలో జరగనుందనీ, ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

క్రీడలు నిర్వహణ నేపథ్యంలో ఎంఎల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు సంసద్ క్రీడా మహోత్సవ్ పోస్టర్‌ను విడుదల చేసినట్లు క్రీడా పోటీల నిర్వాహకులు శ్రీమతి హసీనా షేక్ తెలిపారు. జిల్లాలో పాఠశాల విద్య, జిల్లా పంచాయతీ రాజ్, క్రీడా సంస్థల సంయుక్త సమన్వయంతో పోటీల నిర్వహణకు సంబం ధించిన ఏర్పాట్లు చేయబడు తున్నాయని జిల్లా క్రీడాసాధికారిక అధికారి డి.ఎమ్.ఎమ్. శేషగిరి వెల్లడించారు.

# జాతీయ కవిత విజేతగా సుబ్బారావు

మొదటిపేజి తరువాయి

జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నూక సంపత్ కుమార్,జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల భాగ్యలక్ష్మిలు విజేత సుబ్బారావును అభినందిస్తూ మెమొంటోను పంపించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం







**– ఎస్.ఆర్.ఎం. యూనివర్శిటీకి విజేత ట్రోఫీ**

**కాకినాడ మేజర్ న్యూస్:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌ను అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ సహకారంతో జెఎన్‌టీయూకే, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.

విజేతలు :ఫైనల్ పోటీ : ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, మద్రాస్ యూనివర్సిటీపై 3–0 తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది.

**తృతీయ స్థానం:** తృతీయ స్థానం కోసం జరిగిన పోటీలో కేరళలోని కాలికట్ యూనివర్సిటీ, తమిళనాడులోని భారతియార్ యూనివర్సిటీపై 3–2 స్కోర్ తేడాతో గెలిచి మూడో స్థానాన్ని దక్కించుకుంది.

యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ&టోర్నమెంట్ కన్వీనర్ డా.జి.శ్యామ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...

**ప్రథమ స్థానం : ఎస్ఆర్ఎం యూనివర్సిటీ**
**ద్వితీయ స్థానం : మద్రాస్ యూనివర్సిటీ**
**తృతీయ స్థానం : కాలికట్ యూనివర్సిటీ**
**నాల్గవ స్థానం : భారతియార్ యూనివర్సిటీ**

**బహుమతి ప్రదానం**

విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ టీమ్‌కు అంతర్జాతీయ వాలీబాల్&బీచ్ వాలీబాల్ క్రీడాకారుడు ఎం.సిహెచ్.ఆర్.కృష్ణంరాజు కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గరికపాటి బిందు మాధవ్, ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఏఐయు అబ్జర్వర్ డాక్టర్ ఇ.త్రిమూర్తులు ట్రోఫీని బహూకరించారు. ఈ సందర్భంగా, గెలుపోటములను సమానంగా స్వీకరించినపుడే ఏ రంగంలోనైనా ముందంజలో ఉంటామన్నారు. రన్నరప్‌గా నిలిచిన మద్రాస్ యూనివర్సిటీ టీమ్‌ను కూడా వారు ప్రత్యేకంగా అభినందించారు. మొదటి నాలుగు స్థానాలలో నిలిచిన టీమ్స్‌కి నగదు బహుమతులు కూడా అందజేశారు.టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జి.పి.రాజు మాట్లాడుతూ, ఈ పోటీలలో మొదటి నాలుగు స్థానాలుసాధించిన జట్టులు మణిపాల్ యూనివర్సిటీ జైపూర్ జరుగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటాయని పేర్కొన్నారు.

**అభినందనలు..**టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించినందుకు యూనివర్శిటీ అధికారులను, క్రీడా విభాగం అధికారులను ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు,ఓఎస్ ప్రొ.డి.కోటేశ్వరరావు,స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డా.ఎ.కృష్ణ మోహన్,యూనివర్శిటీ డైరెక్టర్లు,కోచ్‌లు,మేనేజర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, టీచింగ్ &నాన్ టీచింగ్ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలి






**– వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు**

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా సహకరించాలని వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంభద్రిరాజులు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం ఆత్రేయపురం రజకపేట, కుమ్మరిగూడెం, బుల్లిపేట లలో మన ఊరు మన బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించడంతోపాటు డ్రైన్లలో పూడికలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్రమం ద్వారా గ్రామ యువతతో కలిసి పరిశుభ్రం పనులు చేస్తామన్నారు. ఇందుకోసం గ్రామంలో యువత నడుం బిగించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రం చేసుకుంటే ఆరోగ్యకరంగా ఉండవచ్చు అన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు ప్రస్తావిస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇళ్లల్లోని చెత్తను తీసుకొచ్చి నిర్దేశించిన ప్రదేశంలో వేయాలన్నారు. ఆ చెత్తను పంచాయతీ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మంతెన ఆనందరాజు, వేగేసిన ప్రసాద్ రాజు, శ్రీనివాసరాజు, చేకూరి రమేష్ రాజు, అడ్డాడ సాంబమూర్తి రాజు, ముదునూరి గోపాల రాజు, సురేష్ రాజు, శ్రీనివాసరాజు గోపిరాజు, ఎర్ర అబ్బాయి, చంపాటి ధర్మరాజు, నారాయణ రావు, గ్రామానికి చెందిన యువత పాల్గొన్నారు.

## ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ





**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరులోని కస్తూరిబా విద్యాలయంలో 9, 10వ తరగతి విద్యార్థినులకు సిపిఆర్ పై శిక్షణ ఇచ్చారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా గ్రామం,రాష్ట్రం, దేశం మొత్తం కూడా ఆరోగ్యంగా ఉంటుందనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పనిచేయుచున్నటువంటి సంస్థ ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రథమ చికిత్స,హెల్తీ లైఫ్ స్టైల్(ఆరోగ్య జీవన విధానం) కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు చేయవలసిన అత్యవసర చికిత్స సిపిఆర్‌లపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. తర్వాత 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన 30 మంది అభ్యర్థులకు ప్రథమ చికిత్స,గృహ వైద్యం,హెల్దీ లైఫ్ స్టైల్, సిపిర్ లపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యభారతి,ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ పి.శ్రీనివాసరావు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్(రాజమండ్రి) డాక్టర్ ఏ.వి.యల్. నారాయణ, కార్యదర్శి, ఆరోగ్యభారతి (ఆంధ్రప్రదేశ్) దీనదయాల్ హాస్పిటల్ (నాగాయలంక) పాల్గొని అభ్యర్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సేవాభారతి వైద్యులు గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 15 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు 11 కెవి ఫీడర్ పై ఆర్డిఎస్ఎస్ పనులలో భాగంగా 24 గంటల విద్యుత్ సరఫరా కొరకు కొత్త బ్రేకర్ నిమిత్తం 33/11 కె.వి కానూరు సబ్‌స్టేషన్ పరిధిలో గల ఉసులుమర్రు, కానూరు అగ్రహారం, కానూరు, నడుపల్లి గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును.వ్యవసాయ విద్యుత్ ఉదయం 4.00 గంటల నుండి 12:00 గంటలవరకు కొనసాగించ బడును.కావున గృహవిద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్. నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ వారు కోరారు.

# డివైడర్‌ను ఢీ కొట్టి లారీ బోల్తా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట కాకినాడ కెనాల్ రోడ్డు రైల్వే గూడ్స్ షెడ్ ఎదురుగా ప్లే ఓవర్ బ్రిడ్జి డివైడర్ ఆదివారం తెల్లవారుజామున ఒక లారీ డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు, లారీ బోల్తా కొట్టిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# 16 నుండి వెంకన్న ధనుర్మాసోత్సవాలు





**– నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 16 నుంచి నెలరోజులపాటు ధనుర్మాసోత్సవాలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఉత్సవాల అనంతరం 14న గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈఉత్సవానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్యంగా వివాహం ఆలస్యమైన వారు ఈ క్రతువులో పాల్గొంటే వివాహం త్వరితగతిన అవుతుందని నమ్మకం. నిత్య అన్నదాన పథకానికి తణుకుకు మోటపర్తి సూర్య వెంకట కృష్ణ శేషగిరిరావు, కాదంబరి సత్యవాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116 లు విరాళంగా సమర్పించారు.

వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ఆదిత్యలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల (అటానమస్) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డిసెంబరు 14వ తేదీ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ భారతదేశపు ప్రజలలో ఇంధన పొదుపు ప్రాముఖ్యత తెలుపటానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన 'జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం' జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఇంధనాలు అమూల్యమైనవి వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి శక్తి పొదుపుపై విద్యార్థులలో అవగాహన అవసరమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 'ఇంధన పరిరక్షణ పొదుపు మరియు ఆవశ్యకత'ను స్థానిక ప్రజలలో పెంపొందించేందుకు సాంబమూర్తినగర్, అయోధ్యనగర్, శాంతి నగర్ జి.ఒ కాలని, ఇంద్ర కాలనీ, కన్నయ్యకాపు నగర్, డైరీఫారమ్, పలంరాజు నగర్, తదితరా విధులల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ల యజమానుల ఆధ్వర్యంలో గ్రామీణ రహదారి మరమ్మత్తులు

**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండాల కాలనీ గ్రామంలో గ్రామీణ రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడాయి. దాంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని పలు మార్లు అధికారులకు,స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలిపిన ప్రయోజనం లేకపోవడంతో స్థానిక ట్రాక్టర్ల యజమానులు వారి సొంత ఖర్చులతో ఆ రహదారికి మరమ్మతులు చేపించడం జరిగింది. ఎవ్వరు వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుమా అనే సామెత లాగా ట్రాక్టర్ల యజమానులు వారి సొంత ఖర్చులతో రహదారి మరమ్మత్తులు చేయడంతో పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. ఆ గ్రామ ప్రజలు ట్రాక్టర్ల యజమానులకు ధన్యవాదములు తెలిపారు. ఆ రహదారి మరమ్మాత్తులకు యర్ర గొర్ల



నరసింహారావు, తాటి అశోక్, సుంకర రాంబాబు, ఏసుపాక రాంబాబు, నాంపల్లి నరేంద్ర, మొద్దుల బుజ్జోడు, పూనెం వెంకట్రావు, సిసం అర్జున్ తదితరులు సహకరించారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యం

**– కాపు పొలిటికల్ జె.ఎ.సి. కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా తుమ్మలపల్లి వాసు నియామకం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాపు కులాలసంక్షేమం, రాజ్యాధి కార సాధన లక్ష్యం గా పనిచేసే కాపుపొలిటికల్ జె.ఎ.సి. కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ లపల్లి వాసు నియమితుల య్యారు. కాపు జాతి అభివృద్ధికి,వారి రాజకీయ సాధికారతకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేశారు. **నియామక ఉత్తర్వుల జారీ..** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల కాపు పొలిటికల్ జె.ఎ.సి. వ్యవస్థాపక చైర్మన్ వెల్పూరి శ్రీనివాస్, తుమ్మలపల్లి వాసును కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ చైర్మన్ శ్రీనివాస్ స్వయంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.

**నియామకం అనంతరం తుమ్మలపల్లి వాసు మాట్లాడుతూ..**

**-సంక్షేమంపై దృష్టి :** కాకినాడ జిల్లా పరిధిలోని కాపు కులాల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**-యువతకు మార్గదర్శకం :** కాపు యువతను సరైన మార్గంలో నడిపించి, వారికి అవసరమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు.

**-ప్రధాన ధ్యేయం :** భవిష్యత్తులో కాపు కులాల సంక్షేమం, రాజ్యాధికారమే ప్రధాన ధ్యేయంగా జె.ఎ.సి. తరపున పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తుమ్మలపల్లి వాసు నియామకంతో కాకినాడ జిల్లాలో కాపు వర్గాల రాజకీయ చైతన్యం మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

# మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో బాలికలకు రక్షణ

**– సి.ఎం.చంద్రబాబుకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కృతజ్ఞతలు**



**కాకినాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల వ్యక్తిగత రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. శాసన మండలిలో తాను చేసిన విజ్ఞప్తికి స్పందించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు, కాకినాడలోని శ్రీనగర్ నగరపాలక సంస్థ బాలికల పాఠశాలలో జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్‌టెస్ట్ సర్టిఫికెట్లు, ఇటీవల నేషనల్స్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారుల సర్టిఫికెట్ల బహుకరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రిపద్మశ్రీ,ఆమె భర్తనారాయణరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అర్జునరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ, మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ (స్వీయ రక్షణ) నేర్చుకోవడం ద్వారా ఆపద సమయాల్లో వారిని వారు రక్షించుకునే అవకాశం ఉంటుందని, ప్రతి బాలిక తప్పకుండా మార్షల్ ఆర్ట్స్‌ను సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, సౌత్ కొరియాలోని టైక్వాండో ఇంటర్నేషనల్ కౌన్సిల్ నుండి వచ్చిన బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డెన్, సెకండ్ డెన్ సర్టిఫికెట్లను బ్లాక్ బెల్ట్ టెస్ట్ పాసైన క్రీడాకారులకు అందజేశారు. అదేవిధంగా, ఇటీవల రాయ్‌బ రేలీలో జరిగిన నేషనల్స్‌లో మెడల్స్ సాధించిన హర్షవర్ధన్, వంశీ, వెంకన్నదొర, హరికిరణ్, గంగాభవానీలకు, అలాగే హరిద్వార్ నేషనల్స్ మెడలిస్ట్‌లైన అఖిల్, మల్లికలకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా చిన్నారులకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్న జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అర్జునరావును ఎమ్మెల్సీ దంపతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ సత్యనారాయణ, తులసీ, కె.వి.సత్యనారాయణ, పి.త్రిమూర్తులు,అరుణ,దుర్గా,జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఓజుబంద నల్లరాయి క్వారీలతో ఇబ్బందులు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గంగవరం మండలం ఓజుబంద నల్లరాయి క్వారీలతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ప్రజలకు హాని చేసే ఓజుబంద నల్ల రాయి క్వారీలను తక్షణమే మూసివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేసారు.ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గంగవరం మండలం ఒజుబంద గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆదివాసీలతో ఆదివారం ఉప సర్పంచ్ కుంజం లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన గ్రామ ప్రజలు ఓజుబంద గ్రామ ప్రాంతంలో ఉన్న నల్ల రాయి క్వారీ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విచ్చలవిడిగా బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వల్ల నివాస గృహాలు, టీవీ లు పగిలిపోతున్నాయని, బ్లాస్టింగ్ జరిగినప్పుడు క్రషర్ స్టోన్ మిల్లువల్ల వచ్చే దుమ్ము దూళివలన అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని ఇప్పటికే మూడు క్వారీలు నిర్వహణలో ఉండగా మరొక కొత్తక్వారీ మొదలు పెడుతున్నారని దీనిపై గ్రామసభలు అందరం వ్యతిరేకించినప్పటికీ మొండిగా మైనింగ్‌దారులు ముందుకు వెళ్తున్నారని కావున దీనిపై సంఘం తరపున న్యాయం చేయాలని, నిర్వహణలో ఉన్న మూడు క్వారీలను మూసి వేయించాలని అదేవిధంగా కొత్త క్వారీ కూడా మాకొద్దంటూ ప్రజలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ మైనింగ్ నిర్వహణకు వ్యతిరేకం కాదని అయితే ప్రజలకు హాని కలిగించే విధంగా, ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా నడుస్తున్నటువంటి క్వారీలు ఎవరి ప్రయోజనాల కోసం అని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నప్పుడు మైనింగ్లకు లీజులు ఎలా ఇస్తారని ఆయన మైన్స్ అండ్ జియాజి డిపార్ట్మెంట్ అధికారులును ప్రశ్నించారు. తప్పుడు మార్గంలో లీజులు పొంది ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా క్వారీలు నిర్వహిస్తా ఉంటే అటువంటి వారికి మైనింగ్ డిపార్ట్మెంట్ అండగా నిలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రంపచోడవరం డివిజన్లో ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే ఇటువంటి క్వారీలు చాలా ఉన్నాయని, అయితే స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ క్వారీలు నిర్వహించబడుతున్నాయని చాలా చోట్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ కొంతమంది ప్రజలను మైనింగ్ మాఫియా అధికారులు ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి తమ వైపు లాక్కొని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఇకనుంచి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏజెన్సీలో నిర్వహిస్తున్న మైనింగ్లపై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజలకు పర్యావరణానికి అడవికి, జీవజాతులకు ముఖ్యంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తున్న మైనింగ్ మాఫియాలు ఏజెన్సీ నుంచి తరమి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు హాని చేసే అక్రమ మైనింగ్ లపై ప్రజలంతా ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని మైనింగ్ మాఫియా తో చేతులు కలిపి ఐక్యంగా కలిసి ఉండే ఆదివాసి ప్రజలు విడిపోవద్దని ఆదివాసులందరూ ఐక్యంగా కలిసి ఉంటేనే బలంగా పోరాటం చేయగలమని ఈ సందర్భంగా ఆయన ఆదివాసులను కోరారు. మైనింగ్ నిర్వహణదారులు సమస్యపై దరఖాస్తులు చేస్తుంటే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు ఆదివాసి సంక్షేమ పరిషత్ భయపడేది లేదని ప్రజలు కూడా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ధైర్యంగా ముందుకు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మైనింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలో విచ్చలవిడిగా అక్రమ క్వారీ లు నిర్వహణలో ఉండటానికి మైనింగ్ డిపార్ట్మెంట్ కారణమని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రభుత్వాలు దీనిపై స్పందించి ప్రజలకు హాని చేసేటటువంటి ఓజుబంధ నల్లరాయి క్వారీలపై ఉక్కుపాదం మోపకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని ఆయన హెచ్చరించారు. కార్యలను తక్షణమే మూసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, గ్రామ పెద్దలు చేడం పోతురాజు, రాధాకృష్ణ దొర, సంకూరు దొర, దొరబాబు దొర, బాపనమ్మ, కాంతమ్మ, పార్వతి, ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరంలో 400 మందికి వైద్య సేవలు





రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో రంపచోడవరం సిరిగిందలపాడులోని మిషన్ ఆసుపత్రిలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో సుమారు 400 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ జి.వి.రామారావు,డాక్టర్ కస్తూరి సుబ్రమణ్యం,డాక్టర్ టి.వి.సుబ్బా రావు, డాక్టర్ పోతులరామారావు, డాక్టర్ మణికంత,డాక్టర్ శ్రుతి వైద్యసేవలు అందించారు.జి.యస్. ఎల్.జనరల్ ఆసుపత్రి,రాజానగరం నుండి ప్రత్యేక వైద్య నిపుణులు చెవి, ముక్కు, గొంతు, చర్మ వ్యాధులు, ఎముకలు, కీళ్ళు, స్త్రీల వ్యాధులు, జనరల్ వ్యాధులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నరోగులకు 89మందికి రక్తపరీక్షలు, 9మందికి థైరాయిడ్ పరీక్షలు, 12గురికి ఇ.సి.జి లు,14మందికి ఎక్స్ రేలు,7గురికి ఫిజియథెరపీ చేసినట్లు స్వామిజీ తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 97మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 16మందికి కళ్లజోళ్లు అందజేసి, 10మందిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించారు.

ఈ వైద్య శిబిరం ను రామకృష్ణ మిషన్ ధర్మ వైద్యశాల ఇంఛార్జి స్వామి లోకమయనంద మహారాజ్ పరివేక్షించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల (ఎస్టీ) కమిషన్ ఛైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి సందర్శించి, రామకృష్ణ మిషన్ గత 4 దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతంలో చేస్తున్న సేవలు అద్భుతమని ప్రశంసించారు. ఈ వైద్య శిబిరంలో మాజీ జెడ్పిటిసి యర్రా వెంకట రామకృష్ణ , తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడబాల బాపిరాజు, నండూరి రాంబాబు క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్.జి.బి.భగిరథ రాజు, మంగిరెడ్డి, జీరాక్స్ రాము, చంద్రరావు, రాజా మల్లేష్, వై.వి.సత్య నారా యణ, రాఘవరావు, సిబ్బంది పాల్గొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామిజీ తెలిపారు.

## ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ భక్తుల నామస్మరణ మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల నడుమ భక్తులు నామస్మరణతో తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ తిరుచి సేవా కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు దేవస్థానం ఈ ఓ వేంద్ర త్రినాధరావు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి హాస్పిటల్‌లో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి మండలం జెడ్ రాగంపేట శివారు సాయి హాస్పిటల్ నందు జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల స్పందన, అగ్నిమాపక కేంద్రం ఎస్సై చెల్లె అనిల్ కుమార్, ఎల్ ఎఫ్. జి జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించిన ప్పుడు స్పందించే అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. ముఖ్యంగా డీసీపీ సిలిండర్, సి ఓ 2 సిలిండర్ వినియోగం గురించి, సాయి హాస్పిటల్ సిబ్బంది కి ఫైర్ సిబ్బంది క్లాసులు చెప్పి వారికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ముంద్రు ఎర్రబాబు, అగ్నిమాపక అధికారులు చెల్లె అనిల్ కుమార్, కే వి వి శేఖర్, ఎన్ వి వి సత్యనారాయణ, సాయి హాస్పిటల్ సిబ్బంది. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణికి 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమన్ ఇన్ బిజినెస్' అవార్డు

**- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని యువత, మహిళా పారిశ్రామిక వేత్తలకు నారా బ్రాహ్మణి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు.

ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ముంబయిలో శనివారం రాత్రి బిజినెస్ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన అవారుర్దుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆమెకు 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమన్ ఇన్ బిజినెస్' అవార్డును అందించారని చెప్పారు.అరుదైన అవార్డు అందుకున్న నారా బ్రాహ్మణికి ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందనలు తెలిపారు.

భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# లయన్స్ విజన్‌చే వాటర్ ప్లాంట్ బహూకరణ



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక రామారావుపేటలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ (ఓరియంటల్) పాఠశాలకు సుమారు రూ.1,50,000 విలువ చేసే అత్యధిక వాటర్ ప్లాంట్‌ను లయన్స్ విజన్ క్లబ్ చే బహుకరించగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు లాంచనంగా ప్రారంభిoచారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో మహిళలు అత్యధికంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.లయన్స్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి జీవితాల లో ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వృద్ధాశ్రమాలకు సహకారాన్ని అందించడమే కాక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహణకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అభినందించారు. వాటర్ ప్లాంటును ఆదిలక్ష్మి సోమశేఖర రావు జ్ఞాపకార్థం వారి వంశీకులైన అనన్య, సోమేశ్వర్రావు, భానుమతులు దాతలుగా ముందు రావడం పట్ల లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు రక్షణ మంచినీటి సరఫరాకు ఎటువంటి అవాంతరం కలగకుండా నిరంతరం జరిగేలాగా లయన్స్ జోన్ చైర్ పర్సన్ ఎం.ఎస్. ఆర్.వి. సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అభినందిస్తూ వివిధ ప్రాజెక్టుల నిర్వహణకు దాతల నుండి ప్రత్యేక సహాయ సహకారాలను తీసుకురావడంలో ఎం.ఎస్.ఆర్.వి. తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ స్ఫూర్తిదాయకమని లయన్స్ గవర్నర్ అన్నారు. కార్యక్రమానికి లయన్స్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు నల్లమిల్లి శ్రీదేవి రెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో కార్యదర్శి బులుసు శ్రీవాణి, కోశాధికారి వి.జయలక్ష్మి, జోన్ చైర్ పర్సన్ మణిబాబు, మాండలిక ప్రసన్న, ఈశ్వర కుమార్, లింగమల్లి కృష్ణమూర్తి, వినోద్, మెట్ట రాధా, పుత్రరావు, జయలక్ష్మి, సాయి, బాబా మండలిక శాస్త్రి లు పాల్గొన్నారు. నయన కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ రావుల శ్రీరామ్, డెంటల్ క్యాంపు డాక్టర్ స్వరూప్ ల ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. అంతకుముందు లైన్స్ గవర్నర్‌చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని లయన్స్ విజన్ క్లబ్ నిర్వహించింది. ప్రకృతి రాగ సంస్థ అధినేత కెప్టెన్ మల్లికార్జున్ రావు చే పాఠశాల పిల్లలందరికీ పరీక్ష అట్టలు మరియు బిస్కెట్లను లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అడ్డతీగలలో మెగా మెడికల్ క్యాంప్

**– ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ**

**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీలలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈనెల 16వ తేదీ,మంగళవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధ్యక్షుడు జడ్డా వెంకటరమణారెడ్డి తెలిపారు. రాజమండ్రిలోని ప్రముఖ జీవిఎల్ ఆసుపత్రి సహకారంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.



– క్యాంప్‌లో లభించే సేవలు :

ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా మండల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించబడతాయి.

– ఉచిత వైద్య పరీక్షలు :

బీపీ, షుగర్, కంటి సమస్యలు, ఇతర రకరకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి.

– ఉచిత మందులు:

పరీక్షల అనంతరం అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్డా వెంకటరమణారెడ్డి కోరారు.

– కూటమి నాయకులకు పిలుపు :

ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని మండలంలోని కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేసి, ఎక్కువ మంది లబ్ధి పొందేలా చూడాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరైనా సమస్యలతో బాధపడుతుంటే వారికి పార్టీ తరఫున సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేయబడతాయని ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు.

# రాజవొమ్మంగిలో స్క్రబ్ టైపాస్‌పై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పీహెచ్ సీ పరిధిలోని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మా ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫాస్పై అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. స్థానిక పీహెచ్ సీ వద్దశనివారం వారపు సంత వద్దమార్కెట్ మెడికల్ క్యాంపు నిర్వహించి, స్క్రబ్ టైఫాస్పై వైద్యాధికారి సుష్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మా మాట్లాడుతూ జ్వరం వచ్చి మూడు రోజుల వరకు తగ్గకుంటే రక్త పరీక్షల ద్వారా జరిగే మలేరియా, డెంగీ, లాంటి జ్వరాలు మాదిరిగానే స్క్రబ్ టైఫాస్ ను కూడ గుర్తిస్తారనీ తెలిపారు., చిన్న నల్ల మచ్చ దద్దురు మాదిరిగా శరీరం పై కనిపించి, జ్వరం, తలనొప్ప, కండరాల నొప్పులు, వచ్చినట్లేతే స్క్రబ్ టైఫాస్,అనుమానించవచ్చునని,బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలిగిన చిగ్గర్ మైటు అనే కిటకం మనుషులను కుడుతుందని దానిలో వుండే లాలాజలం (ఒరియేంటియా తుత్సుగ ముషి అనే బ్యాక్టిరియా )రక్తంలోనికి ప్రవేశించి ఇన్ఫెక్షను కు కారణమవుతుందన్నారు. జ్వరం, ఇతర లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి టెస్ట్ చేయించుకోవాలని, ఆలస్యం చేస్తే ఊపిరితిత్తులు, కిడ్నీలు, మెదడు, కాలేయం, ఇతర అవయవాలు పై ప్రభావం చూపిస్తుందన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతు ముఖ్యంగా ఎలుకలు సంచరించే ప్రదేశాల్లో ప్రభావితమయ్యే కిటకాలు మనుషులనూ కుట్టడంవల్ల స్క్రబ్ టైఫాస్ వస్తుందని, దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల ప్రక్కనే నివసించే వారిపై, పొలంపనులు వెళ్లేవారి పై, నేలపై నిద్రించే సమయంలో దుప్పట్లు ఉపయోగిచాలి, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి శుభ్రం చేసి, ఎలుకలు సంచరించకుండా చూసుకోవాలి, కిటకాలు, దోమలు, విషశర్పాలు నుండి రక్షణ పొందాలంటే దోమతెరలు వాడాలని, ముఖ్యంగా పరిసరాలులు, ఇంటి బయట, లోపల, శుభ్రత, పరిశుభ్రత, పాటించాలని తద్వారా స్క్రబ్ టైఫాస్,చీకున్ గునియా మలేరియా, డెంగీ, పైలేరియా వ్యాధులు రాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన కల్పించారు.అలాగే జడ్డంగి పీహెచ్ సీకి సంబందించిన బలిజి పాడు గ్రామంలో ఆదివారం .రాత్రి 8 నుండి 12 గంటలు రాజవొమ్మంగి పీహెచ్ సీకి చెంది దుసరపాము గ్రామంలో సోమవారంరాత్రి 8.పీఎం నుండి 12పీఎం వరకు పైలేరియా నిర్ములన కొరకు నైట్ బ్లడ్ స్మెరు కలెక్షన్ సేకరిరిస్తామని, సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు, లోకల్ లీడర్లు, ప్రజలు సహకరించగలరని సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్. సుస్మా, ఎంటిఎస్ సోమిరెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది ఎమ్మెల్ హెచ్‌పిలు లక్షణ్, రామారావు,సంపత్, దేవి,రేవతి,ఏ.సత్యనారాయఎంపిహెచ్‌ఎలు లక్ష్మయ్య, రాజుబాబు,నానీబాబు, రత్న కుమారి,వరలక్ష్మి,,సరస్వతి, మహేశ్వరీ, ఏఎన్‌ఎంలు,అంగన్వాడీ సిబ్బంది, ఆశలు, గ్రామస్తులు ఉన్నారు.

## దుర్గ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కోనేటి ఆధునీకరణ పనులకు శంకుస్థాపన



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కోనేటి ఆధునీకరణ పనులను ఆదివారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సీనియర్ టిడిపి నాయకులు గ్రామ పెద్దలు రేఖా బుల్లి రాజు మాట్లాడుతూ 2 వేల సంవత్సరంలో రాజపుడి, పరిసర గ్రామాల ప్రజలు భక్తుల సహకారంతో శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని ప్రతిష్టించడం జరిగిందన్నారు. 2003లో అప్పటి శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సహకారంతో శివాలయం కోనేటిని నిర్మించడం జరిగిందని చెప్పారు. ఈ ఆలయం గొప్ప విశిష్టతతో భక్తుల కోరిన కోరికలు తీరడం జరుగుతుందని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఒరిస్సా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఇక్కడ స్వామివారి కడియాలు ధరించడం జరుగుతుందన్నారు.

ఈ కోనేటిని నూతనంగా ఆధునికరించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సహకారంతో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి కోనేటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని బుల్లి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, భూపాలపట్నం ప్రసాద్, ఉప్పలపాటి బుల్లబు, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మన దుర్గ, నంగన నారాయణరావు, నంగన శ్రీను, బత్తుల వెంకన్న, బత్తుల గణేష్, మంచాల హేమాద్రి ప్రసాద్, తాండ్రంగి అచ్చారావు, తిరువీధుల పరమటయ్య, గేద్దం అచ్చిరాజు, ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చు సూరిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు పాలంకి బద్రి నారాయణ మూర్తి, వైస్ చైర్మన్ గేద్దం శ్రీను, ఎండిఓ చంద్రశేఖర్, ఎనర్జీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తీపర్రులో గ్రీన్ గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం తీపర్రు గ్రామంలో డిసెంబర్ 14వ తేదీ ఆదివారం గ్రీన్ గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈటోర్నమెంట్లో తీపర్రు టీంతో పాటు తణుకు సూరి టీం, ఉండ్రాజవరం భాగ్యరాజు టీం, రావిపాడు టీం, సిద్ధాంతం ఫ్రెండ్స్ టీం, ఇరగవరం టీం, జువ్వలపాలెం టీంలు పాల్గొన్నారు.

ఈ టోర్నమెంట్ విజేతలకు భారీ మొత్తంలో ప్రైజ్ మనీ షీల్డ్ అందజేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోడూరి నారాయణరావు, కుందుల వెంకట భూపతి రావు, కందుల సత్యం, కరాటం చిన్ని, ర్యాలీ వెంకటేశ్వరరావు, గేదల స్వామి, సముద్రాల అయ్యప్ప, గుమ్మాపు చిత్ర సేను, ర్యాలీ శ్రీను,ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, మొగల్లపు సీతారాం, సింహాద్రి వీర వెంకట సత్యనారాయణ, బలుసు వెంకట్రావులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

**- డిసెంబరు 15వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలి..**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్15న యథావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 15, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు.పీజీఆర్ఎస్‌కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలుఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. జిల్లా వాసులు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి కోరారు.

# చాంబర్స్ కళాశాల మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్‌కు 2623 మంది హాజరు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక ఛాంబర్స్ కళాశాలల ఆధ్వర్యంలో ప్రస్తుతం 2025 –2026 సంవత్సరంలో పదో తరగతి ,సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న ప్రతి భాపాటవాలన వెలికి తీయుటకు చాంబర్స్ కళాశాల ప్రాంగణంలో మెరిట్ స్కాలర్షిప్ టెస్టు 2026 మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఏఎంసి చైర్మన్, కాస్మో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కాంప్లెక్స్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు విచ్చేసి మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసినారు ఈ సందర్భంగా గాంధీభగవాన్ రాజు మాట్లాడుతూ పాలకొల్లు మండల చుట్టూ ప్రక్కల ప్రాంతాల దిగువ, మధ్యతరగతి కుటుంబాల వారి పిల్లల చదువులకు ఫీజు రాయితీలు ఇస్తూ అత్యున్నత విద్యను అందిస్తూ వారికి చదువు పూర్తి చేస్తూ ఉండగానే మంచి మంచి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తూ ఎనలేని సేవ చేస్తున్న విద్యాసంస్థలు ఛాంబర్ విద్యాసంస్థలని అంటూ ఈ మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు శుభాభివందనములు తెలియజేశారు,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతుందని ఈరోజు నిర్వహించిన పరీక్షకు 2623 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

సెక్రటరీ కెవి సీతారామరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా తమ కళాశాల పాఠ్యప్రణాళికలను సక్రమంగా పూర్తి చేసి జిల్లా ,రాష్ట్ర ,యూనివర్సిటీ స్థాయిలలో తమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాల్లో ఉండటం తమకు అత్యంత గర్వకారణమని తెలిపారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ టెస్ట్ కు విచ్చేసిన విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం , పరీక్ష పాడ్, పెన్ను , ఇతర పరీక్ష సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

ఈకార్యక్రమానికి కళాశాల అడిషనల్ చైర్మన్ తట్టవర్తి కృష్ణమూర్తి,ట్రెజరర్ ప్రవీణ్ భాను ,అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి నందుల సీతారామ రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవి నరసింహారావు,చాంబర్స్ సెక్రెటరీ కటారి నాగేంద్ర కుమార్ ,తదితరులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వాలంటీర్లు హాజరయ్యారు,

### విజయవంతంగా విశ్వహిందూ పరిషత్

# జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు



కాకినాడ, మేజర్‌న్యూస్ :విశ్వహిందూ పరిషత్ కాకినాడ జిల్లా స్థాయి భగవద్గీత పోటీలు 12వ అధ్యాయం భక్తి యోగం పై కంఠస్థ పోటీలు నేడు భానుగుడి బ్రిడ్జి క్రిందగల సిసర్డీ స్కూల్ లో విజయవంతం గా జరిగాయి.వివిధ పాఠశాలల నుండి సుమారు 180 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా అధ్యక్షులు రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ అన్నారు.జిల్లా సంస్కృత విభాగ ప్రముఖ్ చల్లా శ్రీకృష్ణ వాణి మాట్లాడుతూ భగవద్గీత చదవడం లో ముఖ్య ఉద్దేశం నిష్కామ కర్మ.దాన్ని నిస్వార్థ సేవగా మలిచ్చి అందరికీ భగవద్గీత అందాలని అన్నారు ముఖ్య అతిథిగా వి హెచ్ పీ జ్యేష్ఠ కార్యకర్త గరిమెళ్ళ అన్నపూర్ణయ్య శర్మ పాల్గొనీ భగవద్గీత సమాజంలో మానవుల మధ్య నైతిక విలువలను పెంచుతుందన్నారు. గత 31సంవత్సరాలుగా భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.శర్మ దంపతులను కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.విజేతలకు మేమెంటోలు అందించి రాష్ట్ర స్థాయి కి ఎంపిక చేసామన్నారు. పాల్గొన్న వారందరికీ అందరకీ ప్రశంసాపత్రం అంద జేసామన్నారు.వి హెచ్.పి ప్రాంత అధికారి బిక్కినరాజు మాట్లాడుతూ బాల్యం నుంచే భగవద్గీత నేర్చుకోవడం వలన జీవితంలో ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనగలరు అన్నారు.న్యాయ నిర్ణేతలుగా,ఆర్ రవిశంకర్ పట్నాయక్, పి.పద్మావతి, వై సుజన, పి.భవాని,శ్రీహరిమన్నార్, ఎన్ సునీత,, లక్ష్మణశాస్త్రీ,జి.శ్రీదేవి,నిట్టల వి.ఎస్.ఎన్ మూర్తి,శ్రీపాద సుబ్బారాయుడు, వ్యవహరించారు . కార్యక్రమంలో 180,విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సుమారు 200 మంది పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలు 25.12.25 న విజయవాడ సత్యనారాయణపురం కొమ్ము వారి వీధి బాబురావు మేడ వీధిలో 9 గంటలకు విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో జరుగుతాయన్నారు. సంప్రతించవలసిన నెంబర్ %ష్ట్ర%.జగన్మోహన్ ప్రాంతప్రముఖ్ నెం 7981737532లో సంప్రదించవచ్చు అన్నారు.కార్యక్రమంలో ఉదయ భానోజీ రావు,గంధం గోవిందు,రవివర్మ,రుద్రశర్మ, గ్రంధి నాగమణి, తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 15న జిల్లాలో 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం**

**కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 15 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం" కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీల స్థితిని తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు మరియు అవసరాలు ఉన్న వారికి అనుకూల వసతులు కల్పించాలని సూచించారు.అలాగే, ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా కూడా పలు పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సఫాయి కర్మచారి నిరుద్యోగ యువతకు సబ్సిడీపై సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు

**– డిసెంబర్ 31లోగా దరఖాస్తులు**

NSKEDC పథకం ద్వారా తిరిగి కేటాయింపుకు అవకాశం

**– ఈడి జె.సత్యవతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**తూర్పు గోదావరి జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తికి చెందిన నిరుద్యోగ యువతకు NSKEDC పథకం ద్వారా సబ్సిడీపై సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల మంజూరుకు డిసెంబర్ 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకో వాలని జిల్లా షెడ్యూల్ట్ కులముల సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాల కులు జె.సత్యవతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గతంలో మంజూరు చేసిన వాహనాలకు సంబంధించిన ఋణాలను కొందరు లబ్ధిదారులు చెల్లించక పోవడంతో, పథకం నిబంధనల ప్రకారం ఆ వాహనాలు తిరిగి కేటాయింపుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 31, 2025 లోపు కాకినాడలోని ప్రగతి భవన్‌లో ఉన్న జిల్లా ఎస్. కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

అర్హతలు: ఐదుగురు సభ్యులతో గ్రూపుగా ఉండాలి.

ప్రతి సభ్యునికి సఫాయి కర్మచారి సర్టిఫికేట్ తప్పనిసరి.

గ్రూపులో కనీసం ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

మిగిలిన రుణాన్ని 6 శాతం వడ్డీతో 72 వాయిదాల్లో చెల్లించాలి (ఒక్కో వాయిదా రూ.33,064).

మరిన్ని వివరాలకు 6281817023 నంబర్‌ను సంప్రదించాలని జె సత్యవతి కోరారు.

# ఘనంగా శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్





- కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు
- ఆశీస్సులు అందజేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు రాజమహేంద్రవరంలోని హోటల్ జురా పరిణయలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంఘం నాయకులు, కూటమి పార్టీ నేతలు, అభిమానులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కుడిపూడి సత్తిబాబుని శాలువా, పూలగుచ్ఛంతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ద్వారా సత్తిబాబు అందిస్తున్న విశేష సేవలను వాసంశెట్టి సత్యం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. సత్తిబాబు ప్రజా సేవను, నాయకత్వ పటిమను కొనియాడుతూ, ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్యంతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ శుభకార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, వనుం వీరబ్రహ్మంతో పాటు పలువురు ముఖ్య అతిథులు, అభిమానులు పాల్గొని కుడిపూడి సత్తిబాబుకి తమ శుభాకాంక్షలను తెలిపారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆది వారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

సన్నిధికి వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని శ్రీ స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈరథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వెంద్ర త్రినాధరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు సూచనల మేరకు ఆదివారం మండలంలోని దివిలి కాలేజ్ గరల్స్ హాస్టల్ నందు ఎస్సై వి.మౌనిక విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ యువత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వి.మౌనిక తెలిపారు.

ఈ వయసులో కలిగే చెడు సావాసాలు, చెడు అలవాట్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరిని నమ్మవద్దని, తల్లితండ్రుల మాట జవదాటకుండా విద్యాభ్యాసం కొనసాగించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎస్సై మౌనిక విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి చాముండేశ్వరి, విద్యార్థినిలు పాల్గొన్నారు. అనంతరం ఎస్సై మౌనిక హాస్టల్ విద్యార్థినిలతో మాట్లాడి, హాస్టల్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి చాముండేశ్వరిని అభినందించారు.

## పరిమితిని మించి ప్రయాణిస్తున్న బస్సును సీజ్ చేసిన చింతూరు పోలీసులు

**చింతూరు, మేజర్ న్యూస్ :** పరిమితికి మించి బస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని రవాణా చేస్తున్న బస్‌ను చింతూరు ఎస్సై రమేష్ శనివారం రాత్రి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఒడిశా రాష్ట్రం నుండి కుంట మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని చట్టి జంక్షన్ నుండి విజయవాడ వెళుతుండగా చట్టి వద్ద ఎస్సై తనిఖీలు నిర్వహించారు. సంగీత ట్రావెల్స్‌కు చెందిన బస్సులో 110 మంది ప్రయాణికులు ప్రయాణించటం గమనించి బస్సును సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం 35 మంది బస్సులో ప్రయాణం చేయాల్సి ఉంది. అయితే ఈ బస్సులో సుమారు మైనర్లు, మేజర్లు, చంటి పిల్లలతో సహా సుమారు 110 మంది ప్రయాణిస్తున్నారు. ఇది గమనించిన ఎస్సై బస్సును సీజ్ చేశారు. అలాగే బస్సు(సిజి 19 యఫ్ 3366) లో డ్రైవర్లు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒక డ్రైవర్ డ్రైవ్ చేస్తున్నారు. ఇటీవల ట్రావెల్ బస్సులు ప్రమాదాలకు గురి కావటం జరుగుతుందని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు కఠిన తరం చేసిందని తెలిపారు. గురువారం రాత్రి కూడా మారేడుమిల్లి ఘాట్ రోడ్‌లో ట్రావెల్ బస్సు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు




జరగకుండా మారేడుమిల్లి ఘాట్ రోడ్‌లో శనివారం నుండి రాత్రి పది నుండి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించినట్లు చింతూరు సిఐ గోపాలకృష్ణ విలేకరులకు తెలిపారు. సంగీత ట్రావెల్ బస్సుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పరిశ్రమలకు అనుకూలంగా ప్రత్తిపాడు ప్రాంతం

- కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలికి ఆనుకుని ఉన్న ప్రత్తిపాడుపై ఎన్నారైలు, పారిశ్రామికవేత్తల దృష్టి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలంగా ఉండడంతో, పలువురు ఎన్ఆర్ఐ లు (ప్రవాస భారతీయులు) మరియు పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతంపై ఆసక్తి చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం, ఈ నియోజకవర్గం కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి కి ఆనుకుని ఉండటం.

పెట్టుబడులకు అనుకూలత :కిర్లంపూడి, ప్రత్తిపాడు, శంఖవరం మండలాలు పోర్టుకు, రాజమహేంద్రవరం విమానాశ్రయానికి మరియు ఎన్ హెచ్ -216కి దగ్గరగా ఉండి, ఉత్తర, దక్షిణ మార్గాలకు అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తున్నాయి.

అవకాశాలు :నియోజకవర్గంలో సుమారు 6,445 ఎకరాల నిరుపయోగ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిని పరిశ్రమలకు కేటాయిస్తే, వేల కోట్ల పెట్టుబడులు, భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే వర్గాలు తెలియజేశాయి.

ప్రస్తుత చర్యలు : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ భూమిని పరిశ్రమలకు కేటాయించేందుకు గాను, కేంద్ర మంత్రి టి.జి.భారత్ సహకారంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి అప్పగించాలని కోరుతూ కాకినాడ జిల్లా కలెక్టర్‌ను కలిశారు.

పెట్టుబడులు : ఏపీ ఎన్నార్టీ సొసైటీ డైరెక్టర్ కనూరు శేషుబాబు, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రిలయన్స్ సంస్థ రూ.65,000 కోట్లతో 500 సంపీడన బయోగ్యాస్ ప్లాంట్లను ఏపీలో నిర్మిస్తోంది. ఇందులో కొన్ని కాకినాడ ప్రాంతంలో కూడా రానున్నాయి.

## థ్రెడ్‌ఆర్ట్‌తో ఎమ్మెల్యే బండారు చిత్రపటం

- ఎమ్మెల్యేపై అభిమానాన్ని చాటుకున్న యువకులు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామానికి చెం దిన పలువురు యువ కులు ఎమ్మెల్యే బండారు పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. థ్రెడ్ ఆర్ట్‌లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటాన్ని రూపొం దించి ఆయనకు వాడపాలెం ఎమ్మెల్యే గారి కార్యాలయం వద్ద బహూకరించారు. థ్రెడ్ ఆర్ట్‌ను యూట్యూబ్‌లో చూసి నేర్చుకుని ఈ చిత్రాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే బండారు కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అందుకు అభిమానంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు. ఈ థ్రెడ్ ఆర్ట్ ను ఆయన ఎంతగానో మెచ్చుకున్నారని యువకులు తెలిపారు. యూట్యూబ్ లో నేర్చుకుని ఇంత అద్భుతంగా రూపొందించడాన్ని ప్రశంసిస్తూ ఎమ్మెల్యే యువకులను అభినందించారు. ఈ ఆర్ట్ కు మరింత ప్రోత్సాహం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. యువకులను బహుమతిని అందజేశారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.